# ఎవరికి?

శ్రీ పసుపులేటి కోటేశ్వరావు
!! !! !!

రు మీరూ మీరేనా మీరేకదూ మీరెవరు" వెంటపోతోన్న నన్ను టపీమని నిలబట్టి అడిగే —బిత్తర పొయ్యాను

'నీకు దేనికి'

'దేనికా—నాకు దేనికా? నాకు కాకుంటే మరెవరికి 'వాలి? నాధా—ప్రియా '

చచ్చాం! జన్మలోచూచిన పాపానపోని ఈముఖం, ఇవ్వాళవచ్చి అమాంతం 'ప్రియా ' అంటూ పైన దూకేందుకు సిద్ధమౌతోందే --కొంపదీసి పిచ్చేమన్నా లేదుకదా—?

'అసలు నువ్వెవరు—'

'అసలు నేనెవరా? నేనెవరో ఇంతవరకూ గుర్తిం చనేలేదూ—అయ్యొ నావిధీ! ఔను — నిన్ను దూరి మటుకు ఏమిటి ప్రయోజనం—అసలు మగనైజమే అంత

నువ్వు మాట్లేడేది ఏమిటో అంతా నాకు అయోమయంగావుంది దయచేసి కొంచెం విపులంగా చెప్పు-'

'ఇంకా విపులంగా చెప్పటానికే ముందోయ్ నాపిచ్చి స్వామీ—ఆనాడు కొవ్వూరు ఫ్లాట్‌ఫారంమీద మిమ్మల్ని చూచాను— అంతే!—అప్పట్నుంచీ మీకోసం—మీ పాదద్వయం కోసం—యీ కోలముక్కు కోసం—యీ చిలిపికళ్ళ కొసం—అబ్బ!—ఎన్నిదేశాలు తిరిగాను— ఎన్నిఊళ్ళు గాలించాను—నేటికి నాఆశలు ఫలించాయి నాదేవుడు నన్ను కరుణించాడు--నాజన్మ చరితార్థమైంది '

'నీమాటలు చాలా విపరీతంగావున్నాయి ఎవరినో చూచి నేనని భ్రమపడుతున్నావులావుంది నాపేరు రామిరెడ్డి, మావూరు అపుటుపాళెం పుట్టింతర్వాత కొవ్వూరు ముఖం జూడ్లేదు '

'అయ్యొ నాస్వామీ ఇంత కఠినాత్ముడివెలా అయిపొయ్యావోయ్. భ్రమా నాది ఔను! నీకేం అర్థమౌతుంది నాబాధ—ఇదిగో ఇంకా అనుమానమే అయితే—నన్ను-నానిండుప్రేమను పరీక్షింప దల్చుకుంటే—ఇదే నాగుండెను ఛ్రున చించిచూడు—నా హృదయ ఫలకంమీద పీ ఆ చిరునవ్వు మోము ఎలాగాఢంగా హత్తుక పోయి వుందో—?"

హరిహరి!! గుండె చూపటానికి రవికపట్టుక పీకుతోంది సందేహంలేదు ఇది పిచ్చే—బహుశా మదపిచ్చి గూడా అయ్యుంటుంది—ఇవ్వాళ నాఖర్మంకాలి నడిరోడ్డు మీద నిలేశింది—ఇప్పటికే దారంటపొయ్యే నలుగురూ అదోరీతిగా చూస్తూ పోతున్నారు ఇక ఆ రవిక కాస్త ఛ్రుమనిపించి ఊరుకుందంటే నాబ్రతుక్కు నీళ్ళధారే! —శ్రీరామచంద్రా

'ఛబ్బెబ్బె! యెందుకూ అంత అగ్నిపరీక్ష. అందున్నా నీమీద నాకు అనుమానం పిచ్చిపిల్ల! ఊరికే ఎమంటావో అని అలాగన్నా. నీకోసం మాత్రం నే విలపించటంలేదూ నిన్ను కలుసుకోటం ఇవ్వాళ నాజన్మకి శివరాత్రి

"నాప్రభూ నన్ను దయచూచితివా? ఓహో ఏమి నాభాగ్యము—ధన్యను, ధన్యను "

'మళ్ళీ ఒస్తా '

'ఎక్కడికి దేవా—నన్ను—యీ నీచరణదాసిని ఏకాకినిచేసి ఎక్కడికీ వెళ్ళటం—

'ఇదో ఈగొంమలోకే—ఇప్పుడే మళ్ళీ ఒచ్చేస్తా— వెంటనే తిరిగొస్తాను ఇక్కడేవుండు—ఏం '

'ఇంకానా— ఇన్నాళ్ళమట్టీ వున్నాను చాలు ఇక నిన్ను ఒదలి ఒక్కక్షణం బ్రతకలేను నరకమో— స్వర్గమో నా దేవునితోపాటు నేనూ — నన్ను ఏలుకో నా స్వామి '

అమాంతం పాదాలమీద వ్రాలికూచింది—చిన్నచిన్న శోకంగాలుకూడా మొదలవుతున్నాయి—

'యీదీనురాలిని అనుగ్రహిస్తానంటేకాని యీ మీ పద

పద్మములను విడిచేలేదిదు—

బజార్న జనసమర్దం ఎక్కువ లేకపోవటం ఒక రకంగా మేలే అయిందిగాని లేకుంటే యీపాటికల్లా ఇదేదో సినిమా షూటింగ్ అని నలుగురూ మూగక పోయారా తిరాచూచి నన్నో పిచ్చివాడిక్రింద కట్టెయ్యక పొయ్యారా? ఈ అపవాదొకటి లేకుండా రక్షించాడు ఆ శ్రీరామచంద్రుడు— ఆపద్బాంధవుడు— ఆర్త జన లేకుంటే ఇంకేమేనా వుండేదా— అసలే ఇప్పటికే ఆఫీసులో అంతా నన్ను ఎచ్చి వాడంటున్నారు—

ఇదో—తప్పుకదూ—నిన్నువిడిచి నేమాత్రం వెళ్ళగలనా—సరేలే ఇంటికిపోదాంలే

ఓహో నేటికికదా నాజన్మ కృతార్థమైంది—

చచ్చినట్టు రూముకు తెచ్చాను టిఫను కారియరూ—చింకిచాపా—బెడ్డింగ్—ట్రంకు—బ్రహ్మచారి సంసారం తయారు—రూమంతా గాలించి చూస్తోంది—

నాదైవమా! హోటలుకూడుతో ఎన్నాళ్ళమట్టీ అవస్థ పడుతున్నావో—కాకికో కబురంపితే ఒచ్చి మీ పాదాల ముందఱ వ్రాలకపోయానా?—శరీరం చూడు ఎలా నీరసించి పోతోందో—

దగ్గరకువచ్చి ఒంటిమీద చెయ్యి వెయ్యబోయింది— బాబోయ్! ఎచ్చిది—రక్కుతుందో ఏంఖర్మో—

అ(—అ(—నిజమే—ఇదోచూడూ బజారువెళ్ళి కావల్సిన సామాను పట్టుకొస్తా హోటలుకూటికేంఖర్మం శుబ్బరంగా ఇంట్లోనే వంటచేసుకుందాం—నువ్వు సిద్ధపడు—నేపోయివస్తా—ఉ

తప్పించుకుని రోజుకుంటూ రోడ్డుమీద పడ్డాను ఇంటి పు చూస్తూంటే భూతగృహాన్ని చూస్తున్నట్టుంది ద్దున్నలేచి ఏ మహాత్ముడి ముఖంచూశానో—దెయ్యం లక్కించుకున్నాను— ముండాప్రపంచం!

రోడ్డంటపడి బ్రహ్మడికొంపకి ఏక బిగువున డాష్ కొట్టా—రసికుడు పేకాడుతున్నాడు!!

ఓరే బ్రహ్మం—అపదరా బాబూ అపదరా—నీపేక పాడైపోనూ—

ఓరేయ్—ఎక్కడన్నా బావ అనుగాని వంగతోట దగ్గరమాత్రంకాదు—అటుది గొంతు పిసికేస్తా—ఒచ్చినవాడవి మర్యాదగా ఆనందించు లేకుంటే ఒచ్చినతోడనే 'జై' పరమే

ఓరేబాబూ—నీపాదాలకి మొక్కుతాను ఒక్క విని తర్వాత ఆడుకుని ఏడవరా అదెవరో దగ ముండ ప్రాణాలు పీకేస్తోంది—

అదెవర్రోయ్—

ఎవరో—నాపాలిటి బ్రహ్మరాక్షసి నన్ను ప్రేమించిందట ప్రేమ

ప్రేమించటమే—ఇంక రొట్టె విరిగి నేతిలోనే పడ్డదిగా—ఓరే రెడ్డీ యెంతైనా స్నేహితుణ్ణి మరి

నీమొఖం వినరా పూర్తిగా

రోజుకుంటూ రొప్పుకుంటూ ఎలా అయితేం పూర్తి చేశా నా గ్రంధాన్ని వాడు విని వినగానే ఒకటే వెకిలి నవ్వు—ప్రక్క విరిగేట్టు నవ్వుతున్నాడు వెధవ—

దానికి ఎచ్చికాదురా ఎచ్చోడా నీబోటి ఎసలైన పిచ్చివాళ్ళకి మందులిచ్చే పరమగురువు అఖరుకి దాని వల్లోనే పడ్డావూ—పద కొంపకి వెళ్ళిచూద్దాం—

నీడకోసము తాడిచెట్టుక్రిందకి వెళితే విరిగి పైన కూలిందట —

ఇద్దరం కొంపకిచేరాం—ఏముందీ చూస్తే! ట్రంకు పెట్టె కాస్తా నా స్తు—అమ్మగారు దాంతోపాటు అంతర్ధానమై పోయారు యీ అంతంలేని అనంతంలోకి—భగవాన్—నిన్ననేగదరా జీతం పుచ్చుకున్నది!!—హోటలు వాడికి ముప్పై చాకలి వాడికి నాలుగు మంగలికి రెండు కొంప అద్దె పదిహేను

చూశావురా దానిప్రేమ! ఎచ్చితంద్రీ—నీట్రంకుని నిర్మలంగా ప్రేమించి ఒచ్చిందిరా అది—మళ్ళీ ఆరు మాసాలవరకూ యీపరిసరాల్లో దొరకదు తర్వాత మళ్ళీ ఎవడో నీబోటిపాణ్ణి ఇంకోయూపంలో ఎరుకుంటుంది

ఇంతమాత్రానికి ఇంకా ఆఫీసులో పిచ్చివాడంటారని ఉడుక్కోటం దేనికోయ్ ప్రబుద్ధా

నేను నేనేనా—అంటే నేనేనా